K L University
(Koneru Lakshmaiah Education Foundation)
Estd. u/s 3 of UGC Act 1956
Green Fields, Vaddeswaram, (via) K.C. Works P.O. - 522 502, Guntur District, A.P.
Phones: 08645-246948, 246615 ' FAX: 08645-247249, 0866-2577902
Constituent College KLCE Accredited by NAAC with CGPA 3.76/4.00
Approved by A.I.C.T.E ± Accredited by N.B.A.± ISO 9001-2000 Certified

# Department of Electronics & Computer Science Engineering

**Report on NSS Activity**

## Digital Penetration Survey in Mellempudi

Conducted on

***12th SEPTEMBER 2017***

Digital Penetration Survey is conducted in Mellempudi, Guntur Dt on 12/09/2017. Students Volunteers of Electronics and Computer Science Engineering department and Faculty in Charge P Gopi Krishna participated in the program.

The volunteers made a survey with help of an android application, by enquiring the villagers whether they are making the digital transaction or not and how they are making the transactions after the demonetization. Students actively surveyed 300+ people in the village.

They have given suggestion to the people who are not making the digital transactions, created awareness to the villagers to make digital transactions and its advantages.

Event Photos:










సమాజంలో ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేయాలని కేఎల్ విశ్వవిద్యాలయంలోని సాంకేతిక విద్యార్థులు నిర్ణయించారు. ప్రజలకు అవసరమైన సేవా కార్యక్రమాల సమగ్ర సమాచారం తెలిసి ఉండాలని భావించారు. అనుకున్నదే తడవుగా 'కేఎల్‌యూగల్స్' అనే పేరుతో ఒక బృందంగా ఏర్పడ్డారు. స్వేచ్ఛ అనే సంస్థ సహకారం తీసుకుని జాతీయ సేవా విభాగంతో కలిసి సమాజహిత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తాడేపల్లి,న్యూస్‌టుడే

# గ్రామీణులకో యాప్

- దత్తత గ్రామాల్లో విద్యార్థుల సర్వే
- ప్రజల జీవనం విధానంపై అధ్యయనం
- 20 ప్రశ్నలతో సాఫ్ట్‌వేర్



సర్వేలో వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్న విద్యార్థినులు

## కోబో కలెక్ట్‌యాప్ రూపకల్పన

గ్రామీణుల స్థితిగతులపై అధ్యయనం చేసిన అంశాలను ప్రభుత్వానికి నివేదించడంతోపాటు దత్తత గ్రామాల్లో తమ వంతు చేయూత ఇచ్చేందుకు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి అంతర్జాలంలో 20 పశ్నలతో ఒక సాఫ్ట్‌వేర్‌ను తయారుచేశారు. దీని ద్వారా సేకరించిన అంశాలను కోబో కలెక్ట్ అనే యాప్‌ను రూపొందించి అందులో పొందపరుస్తున్నారు. స్మార్ట్‌ఫోన్లో యాప్ డౌన్‌లోడ్‌చేసి అందులో ప్రజల స్థితిగుతులను తెలుసుకుని ఆయా సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించాలని నిర్ణయించారు.

## విద్యార్థులు సర్వే చేసిన అంశాలు

కేఎల్‌యూ దత్తత తీసుకున్న 12గ్రామాల్లో 3500 ఇళ్లను సర్వేచేశారు. సొంత ఇల్లు కలిగి ఉన్నవారు ఎంత మంది? అద్దె ఇళ్లలో ఉండేవారు ఎంత మంది ఉన్నారు? పక్కా ఇళ్లు ఎంతమందికి ఉన్నాయి... భవనాల్లో నివసించేవారు ఎంత మంది.. గుడిసెల్లో ఉండే వారి సంఖ్య. ఎంత.. చేతిపంపుల ద్వారా తాగునీటిని తాగుతున్నారా... కుళాయిల ద్వారా నీటిని తాగేవారు ఎంత మంది? శుద్ధజలాలు తాగేవారి సంఖ్య, వంటగ్యాస్ కనెక్షన్లు, కలప ద్వారా వంట చేసుకునే వారు, కిరోసిన్ ఉపయోగించే కుటుంబాలు... మరుగుదొడ్లు ఉన్నవారి సంఖ్య.. రెండు కుటుంబాలకు ఒకే మరుగుదొడ్డి ఉన్న వారు.. బహిరంగ ప్రదేశాలు, మలమూత్ర విసర్జనలు చేసేవారి సంఖ్యతోపాటు ఆర్థిక వనరులు ఎలా సమకూరుతున్నాయనే అంశాలతో భాగంగా వ్యవసాయంపై ఆధారపడిన వారు, వ్యాపారం, బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన వారు, కుటుంబాల వివరాలు.. ఎంతమంది విద్యావంతులున్నారు? ప్రజలకు వ్యాపిస్తున్న వ్యాధులు అంశాలను యాప్‌లో ఉంచారు.

## దత్తత గ్రామాలు ఇవీ

తాడేపల్లి, మంగళగిరి మండలాల పరిధిలోని 12 గ్రామాల్లో సర్వే చేశారు. తాడేపల్లి మండలం వడ్డేశ్వరం, కుంచనపల్లి, ఇప్పటం, గుండిమెడ, మెల్లెంపూడి, కొలనుకొండ, సీతానగరం, చిర్రావూరు, మంగళగిరి మండలం ఆత్మకూరు, దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు, పెద్దపాలెం, చిన్నపాలెం గ్రామాలను కేఎల్‌యూ దత్తత తీసుకుంది.

**సర్వేలో సేకరించిన వివరాలు**

| | |
|---|---|
| గృహాలు మొత్తం | 3500 |
| సొంత ఇల్లు కలిగిన వారు | 2635 |
| అద్దె ఇళ్లల్లో ఉండేవారు | 629 |
| పక్కా ఇళ్లల్లో ఉండేవారు | 1826 |
| భవనాల్లో ఉండే వారు | 780 |
| గుడిసెల్లో నివాసం ఉండేవారు | 658 |
| బోరింగ్ పంపు నీటిని వాడేవారు | 1553 |
| కుళాయిల ద్వారా నీటిని తాగేవారు | 1071 |
| శుద్ధిచేసిన జలాలు కొనుగోలు చేసేవారు | 567 |
| చెరువు నీటిని తాగేవారు | 73 |
| వంటగ్యాస్ వినియోగించేవారు | 199 |
| కలపపై వంట చేసుకునేవారు | 91 |
| ప్రైవేటు పాఠశాలల్లో చదివే వారు | 1250 |
| ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివేవారు | 838 |
| ఎలాంటి చదువు లేకుండా ఉన్నవారు | 1151 |
| బ్యాంక్ ఖాతాదారులు | 2958 |
| ఏటీఎం కార్డులు ఉన్న వారు | 2003 |
| ఏటీఎం కార్డు వినియోగించడం తెలియని వారు | 2048 |
| అంతర్జాలం ద్వారా బ్యాంకింగ్ సేవలు తెలియనివారు | 2808 |
| ఆన్‌లైన్ విధానంతో బ్యాంక్ సేవలు పొందేవారు | 442 |
| నగదు రహిత లవావాదేవీలు తెలియదని చెప్పినవారు | 2380 |
| జీఎస్టీ గురించి తెలియని వారు | 2369 |

## గ్రామీణుల్లో అవగాహన

గ్రామీణ ప్రజల జీవనస్థితిగతులపై సర్వే చేసిన విద్యార్థులు వారికి పల్స్‌పోలియో, ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పించడం.. పరిశుభ్రత, పచ్చదనం అంశాలను వివరిస్తున్నారు. ఆయా గ్రామాల్లో లక్ష మొక్కలు వరకు నాటారు. మద్యపానం, దూమపానం, మత్తుపదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరించారు. మహిళల్లో వస్తున్న వ్యాధుల పట్ల అవగాహన కల్పించి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి ఉచితంగా మందులు ఇచ్చి వైద్య సలహాలు అందజేస్తున్నారు.

## దత్తత గ్రామాలకు కేఎల్‌యూ చేయూత

దత్తత గ్రామాల్లో సమస్యలపై అధ్యయనం చేస్తున్న కేఎల్‌యూ విద్యార్థులు ఇచ్చిన సూచనలతో యాజమాన్యం ఆయా గ్రామాలకు చేయూత ఇస్తోంది ఇప్పటికే గుండిమెడలో నీటిశుద్ధి జలకేంద్రాన్ని ఏర్పాటు చేసింది. వడ్డేశ్వరం, కొలనుకొండ, కుంచనపల్లి వంటి గ్రామాల్లో 150 మరుగుదొడ్ల నిర్మాణానికి సహకారం ఇచ్చింది. ప్రజల సమస్యలను యాప్ ద్వారా యాజమాన్యం తెలుసుకుని ఆర్థిక సహకారం ఇస్తోంది.

### సామాజిక అంశాలపై అవగాహన కలిగింది : నిఖిల్, ప్రభాత్, శ్రీకాంత్, రాఘవ, అజిత్, అభిషేక్




గ్రామాల్లో సర్వే చేసినందున సామాజిక అంశాలపై అవగాహన కలిగింది. తరగతి గదుల్లో పుస్తకాల మధ్య కాలం గడిపే తమకు సమాజం ఎలా ఉంటుందో తెలియదు. దీని ద్వారా అందరి సమాచారం తెలుసు కున్నాం. ఒక్కో కుటుంబంలో ఒకో రకమైన సమాచారం తీసుకున్నాం. ప్రజల జీవన స్థితిగతులు మెరుగుపర్చేందుకు తమతో పాటు తమ విశ్వవిద్యాలయం కూడా చేయూత ఇస్తోంది

### సాంకేతికతపై అవగాహన పెంచాల్సి ఉంది : జయశ్రీ, భావన, అనూష.



గ్రామీణ ప్రజలకు సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన పెంచాలి. ఇందుకు కేఎల్‌యూ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే గ్రామాల్లోకి వెళ్లి పిల్లల్లో కంప్యూటర్ పరిజ్ఞానం పెంచేందుకు ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశాం. పెద్దవారిలో నగదు రహిత లావాదేవీలు, ఏటీఎం వినియోగం, చదువుకున్న యువకుల్లో ఆన్‌లైన్ బ్యాంకింగ్ అంశాలపై అవగాహన కల్పిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకోగలిగాం.

| | |
|---|---|
| **Faculty in charge** | **HoD** |
| **(P GOPI KRISHNA)** | **(Dr. K RAGHAVA RAO)** |